The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) THUUS DAY 7-9-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచొప వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ భాద్రపద బ॥ ౩ గురువారము ౨-౧౨-౧౩౪౨ ఫ. { సంచిక ౩౫

మంచుకూ రాష్ట్ర చరిత్ర

(డాక్టరు లంక సుందరంగారు)

విశాఖపట్టణము, ఆగస్టు ౩౧.—

"మంచూకూ" రాష్ట్రము ప్రపంచ రాష్ట్రములలోకెల్ల చిరుతప్రాయముకలది. ౧౯ సెప్టెంబరు ౧౯౩౧ నుండి యిప్పటివరకు జపానుదేశము ఈరాష్ట్రమును కాపాడుచున్నది. పైన పేర్కొనబడిన తారీఖున జపాను చీనాదేశముమీద దండెత్తి చీనాదేశముయొక్క ప్రాగుత్తర భాగము నలంకరించిన మంచూరియా యనబడు రాజధానిని తనసైన్యములచే ఆక్రమించుకొని వశపరచుకొనినది. గత యిరువది మాసములలోను దూరప్రాచ్య ప్రాంతమంతయు యుద్ధఘోషతో చెలరేగిపోయెను. విధి వైపరీత్యమువలన మాత్రము యీ మంచూరియా సమస్య ప్రపంచయుద్ధము నొకదానిని మాత్రము మనకు దానము చేయలేదు. ప్రపంచయుద్ధమునకు ప్రతిగా మంచూరియా రాజధాని "మంచూకూ" యనబడు ప్రత్యేకరాష్ట్రముగా నిర్మింపబడి జపానుదేశముయొక్క పోషణక్రింద యిప్పటివరకును వర్ధిల్లుచున్నది. మంచూకూ నిర్మాణముమాత్రము సంపూర్ణముగా దూరప్రాచ్య వైషమ్య సిద్ధాంతములను నిర్మూలింపజాలకపోయినది. చీనా రష్యాలు జపానుమీద ఈసమస్యను పురస్కరించుకొని త్వరలో యుద్ధప్రయత్నములకు కాలు ద్రవ్వగలవు.

మంచూరియా రాజధాని, చీనాదేశముయొక్క ఆర్థిక శరీరమునకు వెన్నెము వంటిది. వ్యవసాయమునకేమి, పరిశ్రమలకేమి మంచూరియాయందు విశేషమైన వసతులు కలవు, కాని చరిత్రకాలమునందు మంచూరియా చీనాప్రభుత్వమునకు సంపూర్ణముగా లొంగియుండినందున ఆ రాజకీయానుశాసనములను విప్లవకార్యములకు గురియాయెను. ౧౯౧౧ లో చీనాదేశమునందు చక్రవర్తి పరిపాలనముపోయి ప్రజాహితపరిపాలనము సన్ యాట్ సెన్ నాయకునియాజమాన్యముక్రింద నెలకొల్పబడెను. గతయిరువది సంవత్సరములలో చీనాదేశముపునర్నిర్మాణ ప్రయత్నములలోనేమి, పాశ్చాత్య దేశములతోటి సంబంధ బాంధవ్యములను తగురీతిని పరిష్కరించుకొను ప్రయత్నములలోనేమి, మునిగియుండుటచేత మంచూరియా రాజధానిని దినముకష్టకారకులకార్యక్రమమునకు గురియగుటకు తటస్థించెను. ముఖ్యముగా చీనాదేశముయొక్క సేనానాయకులలొకడగు స్వలాభమునకుగాను దేశమునంతయు చెరబట్టుచుండుటచేత నాంకింగుప్రభుత్వమువారు మంచూరియాయందలి తమప్రజలయొక్కయు, జపాను తదితర పరరాష్ట్రములను, ప్రజలయొక్క జీవితములను, ధనధాన్య సంపత్తిని కాపాడజాలకపోయిరి. ౧౯౩౧ లో చీనాదేశ రాష్ట్రీయ పరిపాలనయొక్క అసమర్థత సంపూర్ణముగా వెల్లడియాయెను.

ఇక జపానుయొక్క వర్తమానకాల చరిత్రనుగురించి విచారింతము. ౧౮౫౩వరకు జపాననిన ఎవరికిని తెలిసినదిగాదు. ఆసంవత్సరమున జపానుయొక్క రేవులన్నియు ప్రపంచరాష్ట్రముల వర్తకమునకు తెరువబడినవి. వర్తకప్రచారముతోపాటు పాశ్చాత్యనాగరికత రాజకీయ సిద్ధాంతములుకూడ జపానుదేశమును ఆవరించుకొని ప్రజలయొక్క మానసిక వైఖరియందు సంపూర్ణమైన అమూలసంస్కారము నొకదానిని సిద్ధింపజేసెను. ౧౮౬౭లో జపానుయొక్క జమీందారు ప్రభుత్వము అంతరించి ప్రజాహిత పరిపాలనమునకు దారితీసినది. ౧౮౮౯లో జపానుచక్రవర్తి శాసన సభలను నియోగించి ప్రజల కనుగుణముగా రాజ్యాంగమును నవపునకు కంకణము కట్టుకొనెను.

గత శతాబ్దమునందలి చివర ముప్పది సంవత్సరములలోను జపానునందలి మార్పులకు మితిలేకయుండెను. పారిశ్రామికముగానేమి రాజ్యాంగ తంత్రమునందేమి సాంఘిక సంస్కరణలందేమి, జపాను త్వరితగతిని ప్రపంచ రాష్ట్రములలో తనయొక్క స్థానమును బలపరచుకొన మొదలిడినది.

దేశీయ ధనాభివృద్ధితోపాటు జనాభాయొక్క పరిణామము వృద్ధిజెందుట సహజమైన ఆర్థిక సూత్రము. జపాను ద్వీపములసమూహమగుటచేత పెరుగుచుండిన జనసంఖ్యకు తగిన వసతులను యేర్పాటు చేయుటకు వీలులేకపోయినను గత యేబది సంవత్సరములలోను జపానుయొక్క జనాభా రెండు రెట్లు పెరిగి యుండెను. ఇప్పటిలో జపానునందు ఆరు కోట్లనలుబది లక్షల ప్రజలుగలరు. అనగా యింగ్లండుయొక్క జనాభాకంటె రెండుకోట్లధికము. ఇట్టినిస్సీర్ణముగు జనాభాను పోషించుట, జపానుయొక్క ప్రథమ కర్తవ్యమాయెను.

జపానుయొక్క వర్తమానకాల చరిత్రను విచారించినచో యీజనాభాయొక్క ప్రాతిఫల్య పర్యవసానము లనేకములు గోచరములు కాగలవు. సమీపమున గల పసిఫిక్ మహాసముద్రమునందుగల ద్వీపములను వశపరచుకొనుట జపానీయుల ముఖ్యోద్దేశ్యము. అంతకన్న సులభమైనమార్గమే మనఅపవాదుగు చీనాదేశమునందు కాలిడిరాజధానులను ఆక్రమించుకొనుట వీరియొక్క పట్టువలగా పరిణమించెను.

౧౮౯౪ లో జపాను చీనాదేశముమీద దండెత్తి కొరియా రాజధానిని చీనాప్రభుత్వముయొక్క యేలుబడినుండి తొలగించి ప్రత్యేక రాష్ట్రముగా నియోగించెను. ఇందుమూలమున, జపానీయులయొక్క వలసప్రయత్నములకు వాణిజ్యమునకు కొరియాయందు విశేషమైన వీలు కుదిరినవి. ఇదేవిధముగా, ఫార్మోసాయనబడు చీనాద్వీపము వీరియొక్క వశమాయెను. తనకు పనికిరాని "సాకలిను" ద్వీపమునందలిఉత్తరభాగమును రష్యాకు ఒప్పగించి, రష్యాకు చెందినటువంటి "లియూకియు" ద్వీపసమూహమును వశపరచుకొని జపాను తనయొక్క సామ్రాజ్యమును బలపరచుకొనెను.

౧౯౦౪-౦౫ లో జరిగియుండిన జపాను-రష్యాయుద్ధము ఈపైన పేర్కొనబడిన జపానుయొక్క జనాభా ప్రాబల్యమును పురస్కరించుకొనియే జరుపబడినది. మంచూరియా కొరియా రాజధానులయందు రష్యాప్రభుత్వముయొక్క పలుకుబడి, ప్రవేశనబడలు జపానునకు హానికరములగుట సహజమాయెను. ఇందుమూలమున జపానుతనయొక్క జీవితమునంతయు ధారపోసి రష్యాను ఓడించుటకుగాను ౧౮౯౫ నుండి ప్రయత్నములు గావించుచుండెను. బలవత్తరమగు పాశ్చాత్య దేశములలో నొకదానితో పోరాడుట జపాను ఆత్మహత్య గావించుకొనుటయే యగునని అనేకులకు అభిప్రాయమాయెను, కాని జపానుయొక్క కార్యదీక్షయే మాత్రము విజయమును చేకూర్చెను.

౧౯౦౫ లో జరిగిన పోర్టుస్మతుసంధిప్రకారము జపానునకు కొరియాయందును, మంచూరియాయందును స్థిరమగు ఆధికారములు చేకూర్చబడినవి. దీనియొక్క దుస్థితి జపానుయొక్క సౌభాగ్యమాయెను. రష్యాదేశముయొక్క బలహీనత జపాను విజృంభించుటకు మార్గదర్శియాయెను.

ఈ జపాను-రష్యా యుద్ధము జరిగినపిమ్మటకూడ, జపానుఇతరరాష్ట్రములందును తనప్రజలకువాణిజ్యములకువసతులను కుదుర్చుటకుగాను ప్రయత్నములు గావించుచుండెను. అమెరికాకు చెందియున్న "హవై" ద్వీపమునందు యిప్పటిలో నూటికి తొంబదిమంది జపానీయులు ప్రజలై యున్నారు. ౧౯౧౪-౧౯౧౮ యుద్ధము సమాప్తిచెందిన తరికి, కొరియా జపానుయొక్క సామ్రాజ్యములో నిమిడ్చుకొనబడినది. యుద్ధమునందు ఇంగ్లాండు ప్రభృతులకు సహాయము చేసియుండుటవలన, పసిఫిక్ మహాసముద్రమునందలి యిదివరలో జర్మనీకిజెందియున్న "మేరియన్సు" ద్వీపములు జపానుయొక్క "మాండేటు"నకు ఒప్పగింపబడెను.

ఈలోపల మంచూరియాయందు జపానుయొక్క జనాభావృద్ధియు పారిశ్రామికాభివృద్ధియు అతిచాకచక్యముతో సమర్థింపబడినవి. చీనా, రష్యా దేశములయొక్క అనామతకు గురియైనప్పటికిని, ప్రపంచ రాష్ట్రముల అసమ్మతికి పాలైనప్పటికిని, నానాజాతి సమితివారి ఖండనకు గురియైనప్పటికిని, జపానుమాత్రము మంచూరియా రాజధానిని వదలలేదు. ఇట్టిసందిగ్ధమగు అంతర్జాతీయ రాజ్యాంగ పరిస్థితులలోగూడ జపాను చలింపక, ప్రపంచము నంతయు ఎదిరించి, మంచూరియా రాజధానిని, "మంచుకో" రాష్ట్రముగా నిర్మించి పోషించుచుండుట మానవ చరిత్రయందలి అద్భుతవిషయములలో నొకటి యగుటకు సందేహములేదు.

మంచుకో రాష్ట్రముయొక్క నిజమైన పరిణామమును గ్రహించుటకుగాను ఇంతవిస్తరముగా జపానుయొక్క వర్తమానకాల చరిత్రను మనము విచారింపవలసివచ్చినది. ఇక మంచుకో రాష్ట్రముయొక్క ప్రస్తుత పరిస్థితులను, రష్యా-చీనా-జపాను సంఘర్షణకు మూలకములగుఆర్థిక, రాజకీయ విషయములను గురించి పైబోవు వ్యాసమునందు మనము గమనింపవచ్చును.

(ఆంధ్రపత్రిక)

దేశీయ సంస్థానములు

[రాజకీయ విద్యార్థి]

3

సంస్థానమునందు అధికారము సంస్థానాధీశునిది. సంస్థానాధీశులు వివిధనామములచే, వివిధ ప్రాంతములయందు పిలువబడుచున్నారు. రాజా, లేక మహారాజా, రావు లేక మహారావు, ఠాకోరు లేక జాం, నిజాం లేక నవాబు మొదలగునవి ఉదాహరణరూపమైన నామములు. అంతట ను వ్యక్తిపూర్వకమైన ప్రభుత్వమే యున్నదని చెప్పవచ్చును. చట్టపూర్వకమైన ప్రభుత్వముసంపూర్ణభావముతో నెచ్చటను లేదనిచెప్పిన అతిశయోక్తి గాజాలదు. పరిపాలనాదృష్టితో దేశీయ సంస్థానములను రెండు భాగములుగా విభజింపవచ్చును:—

౧. పాశ్చాత్యదేశముల పద్ధతిపై, ఆధునికపద్ధతులపై పరిపాలనా పద్ధతుల నవలంబించిన సంస్థానములు.

౨. పరిపాలనయందు, పురాతనకాలము నాటి పద్ధతుల నవలంబించి, మాధ్యమికకాలముయొక్క వాతావరణము గలిగియుండి నిరంకుశ విన్యాసములు గలిగియున్న సంస్థానములు.

దక్షిణ ప్రాంతములయందున్న పెద్ద సంస్థానములు మధ్యభారతమునందున్న కొన్ని, ఉత్తరమునందున్న కొన్ని, అన్నియుగలసి సుమారు ౧౨ ప్రథమ విభాగమునకు జెందినవి. మిగిలినవన్నియును రెండవభాగమునకు జెందినవనియే చెప్పవచ్చును.

ప్రథమతరగతికిజెందిన సంస్థానములలో, మైసూరు అగ్రస్థానము వహించుచున్నది ఉదైపూరు, జైపూరు, నిజముగాగాంచిన, రాజపుతానా మరియు పంజాబునందున్న సంస్థానములు ఎక్కువగా రెండవతరగతికి జెందినవియై యున్నవి. మైసూరు సంస్థానముయొక్కయు రాజపుటానాలోని కొన్ని రెండవభాగమునకు జెందిన సంస్థానములయొక్కయు వర్ణన నిందు పొందుపరచినచో భేదము చదువరులకు తేటతెల్లముకాగలదు.

మైసూరు చరిత్ర

౧. మైసూరు సంస్థానము, వైశాల్యము ననుసరించి, నాల్గవదైనను, జనసంఖ్యఆదాయము ననుసరించి భారతదేశమునందు రెండవసంస్థానము. మూడుప్రక్కల మదరాసు రాష్ట్రముతోను ఒకప్రక్క బొంబాయిరాష్ట్రముతోను జుట్టబడి, మైసూరు సంస్థానము దక్షిణభారతమునందు విరాజిల్లుచున్నది. రాష్ట్రముయొక్క వైశాల్యము ౨౯,౪౭౫ చదరపుమైళ్లు. జనసంఖ్య ౫,౮౫౯,౯౫౨. దీనియందు ౫,౪౮౧,౦౮౯ హిందువులు, ౩౪౦,౪౬౧ మహమ్మదీయులు, ౭౧,౯౨౫ క్రైస్తవులు. దీని వార్షికఆదాయము ౩,౪౬,౩౨౦౦౦ రూపాయిలు. ప్రజల మాతృభాష కన్నడము.

మైసూరు సంస్థాన చరిత్ర పౌరాణికకాలము ముందుకాలము వరకు పోవుచున్నది. కాని ప్రస్తుతము పరిపాలించుచున్న వంశము పదునారవ శతాబ్దముయొక్క అంతమునుండి రాష్ట్రముతో సంబంధము గలదై యున్నది.

౧౫౬౫ వ తల్లికోట యుద్ధము నందు విజయనగర సామ్రాజ్యము పడిపోయినపిదప, మైసూరు స్వాతంత్ర్యము పొందినది. కాని పదునెనిమిదవ శతాబ్దమున అధికారము హైదరలీ మరియు అతనికొడుకు టిప్పూసుల్తాను హస్తగతమైపోయినది. ౧౭౯౯ వ సంవత్సరమునందు శ్రీరంగపట్న విజయము తదుపరి, బ్రిటిషు ప్రభుత్వము వారిచే పూర్వవంశమువారికే ప్రస్తుతము హద్దులతో—రాష్ట్రము ఒసంగబడెను. రాష్ట్రమునందలి కొన్ని భాగములందు గందరగోళములు ప్రబలుటచే రాష్ట్రముయొక్క పరిపాలనను ౧౮౩౧ సం॥నందు బ్రిటిషు ప్రభుత్వమువారు గైకొనిరి. ప్రస్తుతము మైసూరు మహారాజుగారు ౧౮౯౪ సం॥రమునందు సింహాసనారూఢులైరి. వారికి సంపూర్ణాధికారములు ౧౯౦౨ సంవత్సరమునం దొసంగబడెను.

ప్రస్తుతము మైసూరు ప్రభుత్వమునకును, బ్రిటిషు ప్రభుత్వమునకును గల సంబంధములు ౧౯౧౩ సం॥లో గావింపబడిన ఒడంబడిక ననుసరించి, సాగింపబడుచున్నవి.

రాష్ట్రమునందు మహారాజుగారు సంపూర్ణాధికారులు. వారిపక్షమున యొకదివాన్, ముగ్గురు కౌన్సిలు సభ్యులుగల యొక అధికారవర్గము పరిపాలన గావించుచుండును. ఉన్నతన్యాయస్థానమునందొక ఉన్నత న్యాయాధికారి ముగ్గురు సహాయకులతో న్యాయాధికారము సాగించును. క్రింది న్యాయస్థానములన్నియును, బ్రిటిషు హిందూస్థానమునందలి పద్ధతిపైననే సాగింపబడుచుండును.

[illegible] సాగింపబడుచున్నది. [illegible] శాఖల [illegible] పబడియున్నారు. [illegible] ఖర్చుల [illegible] పరిపాలనమునకై ౧౯౨౭—౨౮ సంవత్సరమునందు [illegible] లక్షల రూపాయిలు ఖర్చింపబడినవి. వ్యవసాయ, పరిశ్రమ, వర్తక, విద్యాశాఖలు ఆధునిక పద్ధతులపై నడుపబడుచున్నవి.

ఈరాష్ట్రము వ్యవసాయము, పరిశ్రమ అభివృద్ధి గాంచుటకై, ఎంతయో కృషిసలుపుచున్నది. ప్రజలకు జూపరులకు ఉదాహరణముగా కొన్ని వ్యవసాయ స్థలముల నేర్పాటుగావించి, ఉత్కృష్టమైన విత్తనపుగింజలు రైతులకిచ్చుచు, శాస్త్రీయపద్ధతుల వ్యవసాయమును ప్రోత్సహించుచు, సహకారసంఘముల నెలకొల్పుచు, ఎన్నియోవిధముల వ్యవసాయకులకు సహాయముగావించుచున్నది. స్వయముగా ప్రభుత్వము పరిశ్రమల నెలకొల్పియు, పరిశ్రమలయందు నిపుణులను సరియైన ఆలోచనలను యొసంగుచు, పరిశ్రమాభివృద్ధికై ప్రజలకు మార్గదర్శియగుచున్నది. పెద్ద నీటికాలువలు, త్రవ్వించినది. విద్యుచ్ఛక్తి అతిచౌకగా ప్రజలకు నొసంగుచున్నది. రాష్ట్రముయొక్క విశ్వవిద్యాలయము స్థాపించి, ఎన్నియో కాలేజీలు దాని అధికారముక్రింద నడుపబడుచున్నవి. సాంకేతికవిద్య నభ్యసింపజేయునందులకై ఎన్నియోసంస్థలు ఏర్పాటు గావింపబడినవి- సుమారు ౪ లక్షల రూపాయలీరాష్ట్రము విద్యాశాఖయందు ఖర్చుజేయుచున్నది. ప్రతిశతి ౫౭ గురు వయస్సువచ్చిన మొగపిల్లలును, ౧౫ గురు ఆడపిల్లలు ఈపాఠశాలయందు విద్య నభ్యసించుచున్నారు.

మైసూరు, ౧౯౨౩ సంవత్సరముననే బాధ్యతాయుతసభ నొకదానినిస్థాపించినది. ఈ సభ యొక్క అధికారములు రానురాను హెచ్చింప బడిన వి. ౧౯౨౩ సంవత్సరమున గావింపబడిన రాజ్యాంగ సంస్కరణవిధానమునందీ బాధ్యతాయుత సభ శాసన పూర్వకమైన పద్ధతియందుంచబడినది

ఈసభయందు ౨౦౦ ప్రతినిధులుందురు. వీరందరు అధికారేతరులు. కొందరు అల్పసంఖ్యాకులపక్షమున నియమింపబడుదురు. ఎక్కువసంఖ్యాకులు ఎన్నికలచేతనే సభ్యులుగా పరిగణింప బడుదురు. దీనియందు ప్రస్తుతము స్త్రీపురుష భేదము గూడాలేకుండ జేయబడినది. దీనికి దివాన్ అధ్యక్షత వహించును. సభయొక్క ముఖ్యోద్దేశ్యము సలహానిచ్చుట. దీనికిక్రింద నుదహరింప బడిన అధికారములుండియున్నవి.—

(౧) ప్రజల అవసరములను కష్టనిష్ఠురములను ప్రభుత్వమువారికి నివేదించుట.

(౨) పరిపాలనా విశేషములను అధికారుల నుండి తెలిసికొనుటకై ప్రశ్నలవేయుట-

(౩) ఆదాయవ్యయ అంచనా పత్రముయొక్క విమర్శనగావించి అది ఆధారపడియున్న సిద్ధాంతములపైన పరిపాలనకు జెందిన విషయముల పైనను తీర్మానించుట.

౪. ప్రజలపై క్రొత్తపన్నులు వేయుసమయమున సలహానొసంగుట; మరియు శాసననిర్మాణ సభయందు ప్రవేశపెట్టబడబోవు చట్టము లన్నిటియందును ముఖ్యసిద్ధాంతములపైననుగూడా సలహా నొసంగుట.

పైనుదహరింపబడిన బాధ్యతాయుత సభయేగాక ౫౦ నుండి ౬౦ సభ్యులుగల శాసననిర్మాణసభగూడా నొకటిగలదు. ప్రస్తుతము దీనియందు క్రింద జెప్పబడిన విధముగ సభ్యులుందురు

౧. దివాన్ (అధ్యక్షుడు)
౨. పేర్కొనబడిన(నామినేటెడ్)అధికారులు
౩. ,, ,, అధికారేతరులు
౪. ౨౨ ఎన్నకొనబడిన అధికారేతరులు. వీరినుండి ఇద్దరు పురపరిపాలక సంఘములనుండియు; ౮గురు వివిధజిల్లాలనుండియు; ౯గురు అసెంబ్లీనుండియును; వర్తకసంఘము, హైందవ క్రైస్తవులు, యూరోపా ప్లాంటర్సు, హైందవ ప్లాంటర్సునుండి ఒకరొక్కరును ప్రాతినిధ్యము వహింతురు. అసెంబ్లీకిగల అధికారము లన్నియును గలిగియుండి, యింకను ఇతరఅధికారములుగలిగియుండును. చట్టములనొసంగుటయందు సంపూర్ణ హక్కు దీనికిగలదు. దీనికొక లెక్కలపరిశీలనా సంఘము కలదు. యుంటి సభతీర్మానము ప్రత్యేకముగా నాచరింపబడిన విషయములన్నిటిని సంఘుదృష్టిలోనికి దెచ్చును. చట్టవిషయములో ప్రభుత్వముచకు కౌన్సిలువారిచే నిగ్గింపబడినట్టియు లేకనిరాకరింపబడినట్టి గాణ్ముటులను యొసంగుటందుల కు అధికారముగలదు.

రాష్ట్రమునందంతటను స్థానిక సంస్థలు అధికముగా నేర్పరుపబడి యున్నవి. నగరపురపరిపాలకసంఘములు, పట్టణపురపాలక సంఘములును ౭౭ చిన్నపురపాలక సంఘములునుగలవు. ప్రతిజిల్లాయందును జిల్లాబోర్డును ఎన్నియో గ్రామపంచాయతీలను ఏర్పరుపబడియున్నవి. ౧౯౨౩యొక్క స్కీము ౧౯౧౯ యొక్క భారత ప్రభుత్వచట్టము పై ఆధారపడియున్నదని సులభముగా తెలుసుకొనవచ్చును. సంస్థానాధీశునకు గవర్నర్ జనరల్ గారి యిన్స్ట్రుమెంటులనే సర్టిఫికేటుయొక్క ఆధారమును అవసరముకొలది స్వయముగా శాసనములను గావించు యధికార ముండియున్నది. ప్రస్తుతము పరిపాలన గావించుచున్న మహారాజుగారు నిష్కళంకమైన నడవడియందును, హృదయ వైశాల్యతయందును, ప్రజాభిప్రాయానుసారముగ పరిపాలనయందును, ప్రసిద్ధికెక్కియున్నారు. ప్రస్తుతము రాజకీయ సంస్కరణలకొరకై ఆందోళన సలుపువారుగూడా పైవిషయము నంగీకరింతురు. అనేని కొనంగబడిన నియంతాధికారములను ఖండించెదరు.

ఈ విషయము లన్నియును గమనించిన మైసూరు ఆధునిక కాలములో అభివృద్ధి గాంచు చు రాజ్యాంగసంస్కరణలయందు బ్రిటిషు హిందూస్థానము ననుసరించి నడుచుచున్నదని చెప్పవచ్చును. మైసూరు సంస్థానము తీసుకొనుండు సంస్థానములు భారతదేశమందు యింకను మూడు అర్ధడజనుగూడా లేవని చెప్పవచ్చును. ఈ సంస్థానములయందు ..., విషయము లుండవలసిన విధముగ నుంచబడలేదు. "పత్రికాధికారము, సభలు సమావేశపరచు, సంఘముల నేర్పరుచు, ఉపన్యాసములనిచ్చు, అధికారములులేవు." వ్యక్తులు, ఏన్యాయవిచారణ లేకయే రాష్ట్రము వెలుపలికి నెట్టివేయబడుదురు. ఆస్తులాక్రమింపబడును.

మొత్తముపైన నాగరికపడుచున్న దేశమనగ మైసూరు మరియు ఇతర నాలుగైదు రాష్ట్రములయందు బ్రిటిషు హిందూస్థానము వలెనే స్థితియుండి యున్నది. కాని ఈవిషయము ఇతరసంస్థానవిషయములలో నసవీలులేదు. ఒకటిరెండు సంస్థానములు దప్ప, రాజపుతానాయందలి దేశీయసంస్థానములన్నిటియందు స్థితి చాలా విచారకరముగ నున్నది.

(సశేషము)

— —

"గౌరవార్హమైన సూచన"

రహబరెదక్కన్ అభిప్రాయము

విద్యాశాఖాధ్యక్షుల ఉద్యోగపరిమితి పూర్తి యగుచున్నది. వీరిస్థానమున, సరియైన విద్వాంసుని జాగరూకతతో నియమించ బడుచున్నదనుటలో సందేహము లేదు. వీరయిదు సంవత్సరముల పరిమితమాత్రమే [illegible] ... ఉపకారము చేసెను. ... సాధారణముగా ఉద్యోగుల యుపకారము ... [illegible] ... యుద్యోగమునకు తగిన ... ప్రభుత్వ మేమియు లోప ... లేదు. ... ప్రభువుగారు దయచేసి ... [illegible] ... నుద్యోగపరిమితిని ... కాలమును హెచ్చించుదురని మేమెంతగా నమ్మము. ... విద్యాశాఖా ధ్యక్షుల యుద్యోగపరిమితియందు కొంత హెచ్చించుటకుగాని, లేక యాపదవిపై నుండి ఇంక నెవరినైనను నిలిపించుటకుగాని ... ఉద్యోగార్హులైన వ్యక్తులందు నిరుత్సాహము గలుగ జేయుటయే.

... ఉన్నతోద్యోగముల పైగూడ దేశీయులనే (ముల్కీలనే) నియమింపవలెనను ప్రభువుగారి యాజ్ఞయందలి భావమేమి? ... ఉద్యోగి ... నిర్వర్తించుచున్న పదవియందు తగినముల్కీ ... ఉద్యోగి ... ప్రభువుగారి యుద్దేశ్యమేమి? ఈ విషయములపై మేమిదివరలో మా యభిప్రాయముల వెల్లడించితిమి. ... ప్రత్యేకమగు భూభాగము, ఒక ప్రత్యేక ప్రభుత్వము ... ముల్కీగాక ... ప్రభుత్వము ... యుద్యోగధర్మముల సరిగా నిర్వర్తించగలను ... ఇతరదేశములనుండి వచ్చినవారికివ్వవలసిన ... [illegible]

హెచ్చుగాని ఇంతేకాక ... [illegible] ... మేము ... యుద్యోగులు ... [illegible] ... యుద్యోగ ... [illegible]

[illegible]

మేము ఇస్లామునకు ... హజ్రత్ ఖాలిద్ ... హజ్రత్ ఖాలిద్ ... జనసామాన్యమునకు హజ్రత్ ఖాలిద్‌ను ... [illegible] ... హజ్రత్ ఉమర్ ... హజ్రత్ ఉమర్ ... ప్రతి మానవ మాత్రునకు ... ఖాలిద్ ... హజ్రత్ ... ఖాలిద్ ... ఖాలిద్ ... ప్రజాభిప్రాయమును సక్రమముగ నిర్వర్తించగలరు

మన విద్యాశాఖాధ్యక్షు పదవి ... యుద్యోగములయందు ఖాలిద్ ... ప్రస్తుత ... యుద్యోగపరిమితియందు హెచ్చుచేయ వలసినట్టిగాని, ... ఎవరినైన నిలిపింపవలసిన యావశ్యకతగాని యేమియులేదని మేము సిఫారసు చేయుచున్నాము.

ముల్కీ-లవెుుఅ

విద్యాశాఖాధ్యక్షు పదవికోరుట

ప్రస్తుత విద్యాశాఖాధ్యక్షులగు (నవాబ్ ...) ... మహమ్మద్ ... ఖానుగారు ముల్కీ ... సంవత్సరముల ... పదవిపై నియమింపబడి ... వీరి యుద్యోగపరిమితి పూర్తియగు ... ప్రభుత్వము ... కొంతమంది విద్యాశాఖయొక్క ... ఉద్యోగులు ... ముల్కీ ... దేశముల ... ముల్కీ ... ఉద్యోగ ... [illegible] ... ద్వారా ప్రభుత్వసభకు ... [illegible]

[illegible]

... ఇతర ప్రాంతముల మంత్రులు ... ఇతర ప్రాంతముల ... [illegible]

దిగుమతున్నది ... గోలకొండ ... విద్యాపద్ధతుల ... [illegible] ... ప్రభుత్వ ... సంపూర్ణ విశ్వాసము మాకుగలదు

స్వదేశీ స్వచ్ఛమైనఖాదిగుడ్డల

కుతూహలులకు

మిగుల మంచి తరుణము, చౌకసమయము

గత సంవత్సరముకంటె ఈ సంవత్సరము నూటికి ౨౫/౦౦ నుండి ౩౫/౦౦ తక్కువ వెలగల ఈ నైజాం రాష్ట్రము యొక్క దేహాతి పనివాండ్రు సిద్ధంచేసిన అన్ని విధముల ఖాదిబట్టలు ఈ దిగువ విలాసమున దొరకగలవు.

"తయారుచేయుచోట్లు:—

మెట్టుపల్లి, నిజామాబాదుజిల్లా, కరీంనగరుజిల్లా, ... జిల్లా, ... బాదు.

అమ్మకపుశాఖలు ఏర్పాటుకు:—

... జాల్నా, నాందేడు, పర్భణి, నిజామాబాదు."

విత్తనములు

వర్ష చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమును సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు.
మాజీహార్టికల్చరల్ సర్వేఆఫీసర్ ...
పాయినీర్ హార్టికల్చరల్ యిన్స్టిట్యూట్
... బసీర్బాగ్‌రోడ్డు హైదరాబాద్

హి. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

నోటీసు

౧౯౩౩ అక్టోబరు ౧ వ తేదీ మొదలుగా ని సికింద్రాబాదు - ... రైలుమీద ... కొఱకు ... [illegible] ... లో నామాలు ... పంపుబడును.

(ఆజ్ఞచేత)

చీఫ్ ... ఆఫీసు ... తేదీ ... | ఎచ్. ... [illegible]

రెండు ఉర్దూపత్రికలపై కోర్టుధిక్కార నేరము

[illegible]

హైదరాబాదు మునిసిపలు [illegible]

[illegible]

భగవాలాల నారాయణ్ జీ అస్తిపువ్యాపారము

సుల్తాను బజారు హైదరాబాదు

మావద్ద అన్ని విధములైన స్వదేశీ అత్తరులు తైలము అగరుబత్తీలు [illegible] విక్రయింపబడును.

మిస్ [illegible]

మిస్ [illegible]

[illegible]

హి. ఘ. ద. నిజాం రైల్వే

రాకపోకల కాలములు

[illegible]

రాకలు

	సికింద్రాబాదు	హైదరాబాదు
బెజవాడ–వాడి [illegible]	[illegible]	[illegible]
కాజీపేట–[illegible]	[illegible]	[illegible]
కాజీపేట–[illegible]	[illegible]	[illegible]
వాడి–బెజవాడ ప్యాసెంజరు	[illegible]	[illegible]
వాడి కాజీపేట ప్యాసెంజరు	[illegible]	[illegible]
ఢిల్లీ [illegible] ప్యాసెంజరు	[illegible]	[illegible]

పోకలు

సికింద్రాబాదు–వాడి ప్యాసెంజరు	[illegible]	[illegible]
సికింద్రాబాదు–[illegible] ప్యాసెంజరు	[illegible]	[illegible]
వాడి–బెజవాడ ప్యాసెంజరు	[illegible]	[illegible]
వాడి కాజీపేట ప్యాసెంజరు	[illegible]	[illegible]
బెజవాడ–వాడి ప్యాసెంజరు	[illegible]	[illegible]
ఢిల్లీ [illegible] & కాజీపేట మెయిలు	[illegible]	[illegible]

(చిన్న లైను)

రాకలు

	సికింద్రాబాదు	హైదరాబాదు
[illegible] మన్మాడు ప్యాసెంజరు	[illegible]	[illegible]
మన్మాడు హైదరాబాదు	[illegible]	[illegible]
మన్మాడు హైదరాబాదు	[illegible]	[illegible]
మహబూబునగరు	[illegible]	[illegible]

పోకలు

[illegible] ప్యాసెంజరు		
[illegible] ఫాస్టుమిక్సెడు	[illegible]	[illegible]
హైదరాబాదు మన్మాడు ప్యాసెంజరు	[illegible]	[illegible]
సికింద్రాబాదు [illegible] ప్యాసెంజరు	[illegible]	[illegible]
మహబూబునగరు ప్యాసెంజరు	[illegible]	[illegible]

౧. హైదరాబాదు [illegible] సికింద్రాబాదు [illegible] ప్యాసెంజరుగా పోవును.

౨. [illegible] కాజీపేట [illegible] కలుపును; [illegible] బెజవాడ [illegible] ఫాస్టుమిక్సెడు బండితో కలుపును.

౩. [illegible] కాజీపేట [illegible] ఢిల్లీనుండి [illegible] మిక్సెడు బండితో కలుపును.

గోలకొండ పత్రిక

శ్రీ యువనామ సం॥ భాద్రపద బ॥ ౩

గురువారము

రైల్వే బస్సులలో సమ్మర్దము

సెప్టెంబరు ౧ వ తేదీనాటి హైదరాబాదు బులెటిన్ పత్రిక ప్రస్తుతము మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే బస్సులనుగూర్చి గమనింపదగిన కొన్ని సూచనలను గావించుచున్నది. ఆ సూచనలు రైల్వే బస్సులలో యిప్పుడు కానవచ్చు జనసమ్మర్దము నాధారముగ జేసికొని చేయబడినవి. బులెటిను తెలుపునట్లు ఈ జనసమ్మర్దమునకు సరసరు రైల్వే బస్సులు కాలమునకు సరిగా గమనించి నడవలేకపోవుట ఒక కారణముగా నుండవచ్చును. అంతేగాక ఇతరుల ఏర్పాటులకంటె ప్రభుత్వ నిర్వాహణమునందు ఎక్కువ సుఖమగు ఏర్పాటులుండుటయు ఒక కారణము కావచ్చును. ఏదైననేమి, అన్నియైననేమి జనసమ్మర్దము మాత్రమొకటి తీవ్రముగ ఏర్పడుచున్నది.

అనేక పర్యాయములు ఊపిరి సుఖముగా ఆడకుండునంత సమ్మర్దముచే బాధపడినట్లు కొందరు ప్రయాణీకులు బులెటిను పత్రికకు వ్రాసి మాకును చెప్పియున్నారు. అట్టిజాబులను కొన్నింటిని అప్పుడప్పుడు ప్రకటించియున్నాము. ఈ జనసమ్మర్దమునకు జనులే కారణము. నిజమే బస్సులు పూర్తిగా నిండి ఊపిరి ఆడుటకు సందులేక యున్ననుగూడ జనులు త్రోసికొని త్రోసికొనివచ్చి బస్సులలో నెక్కుట జనుల తప్పుగాక బస్సుల అధికారులది అగునా? కాదు. అయినను ఎవరితప్పైనను ప్రభుత్వమువారు ఆ తప్పులను నష్టములను బాధ్యతను పూర్తిగా నిరాకరింపజాలరు. ఇప్పటికే తప్పు మితిమీరినది. ఇంకను ఉపేక్షించినచో తప్పు మరల ప్రయాణీకులదేయైనను తుదకునా సి దుష్ఫలితము వలని అపఖ్యాతికి ప్రభుత్వము గురికావలసి వచ్చును.

ప్రైవేటు బస్సులకే రోడ్డు వయానా సౌకర్యములను పూర్తిగా వదలివేయుటవలన వాటిలో పరస్పర స్పర్థలు పోటీయు విపరీతమై మొదట పెట్టుబడిదారులకు పిదప ప్రయాణీకులకు జనులకు నుకూడ నష్టము కలుగునని ఆ దురవస్థను తప్పించు నుద్దేశ్యముతో రైల్వే బస్సులను ప్రభుత్వమువారు తమ స్వాధీనము క్రిందికి గ్రహించిరి. ఆ ఉద్దేశ్యమును ప్రభుత్వమువారు చక్కగా నెరవేర్చినారు. ప్రభుత్వమువారు బస్సుల విషయములో ఒకొక్క బస్సులో దాని వైశాల్యము ననుసరించి ఇంతమంది జనులుండవలెనని నిర్ణయించియున్నారు. ప్రైవేటు బస్సుల విషయములో పోలీసువారు ఆ నిర్ణయమును ఏమాత్రము లేక సాగించుచుండ రైల్వే బస్సులలో జనము నింపుచున్నను చక్కగా నుటకు సంకోచించుచున్నారను భావము ప్రజలలో వ్యాపించుచున్నది. ఇట్టి విమర్శనకు తావిచ్చి ప్రభుత్వమువారు రైల్వే బస్సులను స్థాపించిన యుద్దేశ్యమునకే భంగమును కలిగింపరాదు. రైల్వే బస్సులలో జనసమ్మర్దమున్నదని అతృప్తి జెంది ఓర్పు గోల్పోయినవారివల్ల ప్రైవేటు బస్సులకు ప్రోత్సాహము కలుగవచ్చును.

ఇందులో ఇంకొక విషయమున్నది. చట్టముచే పాలనము (Rule of law) అనునది జనులకు ప్రభుత్వమునందు విశ్వాసమును స్థిరముచేయును. చట్టముచే పాలనము అనగా ప్రజలను బంధించు శాసనములకు ప్రభుత్వమునకుసంబంధించినవారును లోబడుట. ప్రైవేటు బస్సులకు అన్వయించు శాసనమును సర్కారిబస్సులని సంకోచముతో రైల్వే బస్సులకు అన్వయింపజేయక ఉపేక్షించుట పైజెప్పిన "Rule of law" కు వ్యతిరిక్తమగును. రాజ్యాంగపద్ధతులందు మూలమగు ప్రజాభిమానము స్థిరముగా నుండవలెనన్న ప్రతిప్రభుత్వమును చట్టమునకు లోబడి యుండుట లాభకరము. కావున "బులెటిను" సూచించినట్లు రైల్వే అధికారులును పోలీసు అధికారులును రైల్వే బస్సులలో సమ్మర్దము లేకుండునట్లు చక్కగా కనిపెట్టవలసినదిగా వినయముతో ప్రార్థించుచున్నాము.

—

త్వరలో వచ్చుచున్నది

పురపాలకశాసనము (చిత్తు)

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వపు వార్తాశాఖయొక్క పైరెక్టరుగారిట్లు తెల్పుచున్నారు:—

"ఈ మధ్య శాసనసభ వారిచే ఆమోదింపబడిన హైదరాబాదు పురపాలక సంఘశాసనము [చిత్తు] నుగూర్చి స్థానిక పత్రికలలో వ్రాయబడిన వ్యాసములు అనేక విశేషములలో అసత్యవార్తలపై నాధారపడియున్నవి. చిత్తు శాసనము యిప్పుడు ప్రభుత్వమువారి అనుమతిని పొందవలసి యున్నది. అనుమతి పొందినవెంటనే ప్రకటింపబడును."

—

"బొంబాయి క్రానికలు" వెలి

ప్రభుత్వవార్తాలయపు డైరెక్టరు గారిట్లు తెల్పుచున్నారు. "బొంబాయిలో ప్రచురింపబడు బొంబాయి క్రానికలు మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానుచే మ. ఘ. వ. నిజాంగారి రాష్ట్రమందు నిషేధింపబడినదని యిందుమూలముగ ప్రజలకు దెలుపబడుచున్నది. కావున అట్టి పత్రిక ప్రతులను ఈ సంస్థానములో తెచ్చుటగాని, పంచిపెట్టుటగాని కొనుటగాని యిక మీదట తగదు.

—

బాలికల ఉన్నత పాఠశాల

శ్రీమతి రాజా రంగారావుగారు జాగీరుగారు పాఠశాల కవసరమగు ౫౦ మామిడిమొక్కలు ఉదార విశ్వాసముతో కొన్నారీ వ్యాపారము క్రితం మాసములో ఇచ్చినారని సంతోషముతో ప్రకటించుచున్నారు.

కార్యదర్శి.

—

స్థానిక వార్తలు

స్త్రీవరుసు సాని దానిని మోసగించినవాడు

—

ఒక హైకోర్టు ప్లీడరుగా, సుల్తానపల్లె ఒకసాని దానిని వేషముగా దొంగవేషములో మోసగించెనను నేరమున కొ రామచంద్రరావుకు హైదరాబాదు మొదటి తరగతి నగర మేజిస్ట్రేటు మూడేండ్ల కఠినశిక్షను విధించెను. శిక్షితుడు హైదరాబాదు హైకోర్టును అప్పీలుచేసెను. అప్పీలు విచారించిన యిద్దరు నవాబు అక్బరు యార్‌జంగు బహదర్ గారును న్యాయమూర్తి రాయ్ విశ్వేశ్వరనాథుగారలు తమ తీర్పులో నేరముయొక్క సంగతులను క్రిందివిధముగ వర్ణించినారు:—

రామచంద్రరావు తాను రాజాబహదర్ వెంకట్రామారెడ్డి గారికి అల్లుడను కొడుకునని, తనకు ఒకప్లీడరు విషయములో కలవారికి రావలసియున్నదనియు టెలిఫోను ద్వారా హైకోర్టు ప్లీడరుకు క్వాజా అబ్దుల్ అజీజు గారికి తెలిపెను. తర్వాత అతడు ప్లీడరు టెలిఫోను చేసి విషయములను వివరింపగా ప్లీడరు అతనివద్దకు వచ్చెనట. అంతట అతడు తినకు ప్రస్తుతమే కొంత చిల్లర అవసరమున్నట్లును కొన్ని ఏర్పాటులు గావించుకొనుటకై ... అప్పు అవసరమున్నట్లును తెలిపెను. ప్లీడరు సంతోషముగ ఆడిగిన మొత్తము నిచ్చెను.

ఇంకొక నేర మేమనగా, రామచంద్రరావు నారాయణరావను ఒక వకీలుగుమాస్తాకు పోయి ఇంటిలో చూపించి పోను న్నదన్నవాడని కొనిపించి మోసపుమాటలు చెప్పి కొన్ని వస్తువులను కొంతసారవస్తువుల్ని చేతుల్లోనుంచి పెట్టి తెచ్చెను. వాటిని అట్టి నాటివిల్లలకిచ్చెను. మూసిన నేరములో అప్పీలుతో తాతన గలు మార్పించుకొనవచ్చుదని చెప్పి సొమ్ములను తీసికొనెను.

మొదటికేసులో ప్రతివాది తరపు నేరము ఋజువుకాలేదని వాదించెను కాని న్యాయమూర్తులు అతని ఒప్పుకొనక మోసగించు ఉద్దేశ్యములోనే డబ్బు గ్రహింపబడెనని నేరము ఋజువగుటకు తగిన సాక్ష్యము కలదని తలచి ...తీర్పు నదైయుంచిరి. రెండవ నేరమువిషయమున రామచంద్రరావు తనతో తెచ్చుకొనెనని ప్లీడరు చెప్పిన వాదము ఒప్పుకొనక కేవలము వస్తువులను దొంగను చేయు వ్యాజ్యములు అంగీకరించిరి. మూడవ నేరము విషయములో సామ్ములను కనిపించిన కోరికను ఋజువు తెచ్చుకొనుటకు వీలులేనందున ఆ నేరము తొలగింపబడెను.

—

పగలక్కై యిచ్చిన వస్తువులతో పారిపోవుట

మహబూబునగరు పురపాలకసంఘ అధ్యక్షుడు సికింద్రాబాదుకు పోయి సికింద్రాబాదు వాస్తవ్యుడను రాజగోపాలరావు అనువాని వద్ద తన నగలను బంగారమును ౩ బంగారుపతకములు ఇచ్చి నగ చేయుమని చెప్పెను. అట్టి సాహసముతో మోసము చేయుటకు ఆ బంగారుపతకములను నగ చేయుటకై యిచ్చెను. అతడు వస్తువులతో పారిపోయెను. పోలీసువారి ప్రోత్సాహముతో నిజాం పోలీసువారు అతనిని పట్టుకొనిరి. అట్టి కేసును సికింద్రాబాదు మేజిస్ట్రేటు గారు నేరస్థునికి రెండేండ్ల కఠినశిక్ష విధించిరి.

—

అద్భుతక్రియలు

ఇప్పుడు సికింద్రాబాదులో తిరుమలయ్యంగారు హైడిక్టా పపరువునకు లోనగు అనేకమంది రోగులకు నయముగా వైద్యముచేయుచున్నారు. ఒక హిందూ స్త్రీకి కళ్లకు వ్యాధి వచ్చి అప్పుడే తను అవసరమై యిచ్చి ఆమెను ఆమె తల్లి గారి దయవల్ల రోగము నుండి విముక్తి పొందినది. వారి వలన ఎంతోమంది ప్రజలు లాభము పొందియున్నారు. అనేకులు వారి సహాయమునకు వెళ్లి చికిత్స పొందుచున్నారు.

పార్సీల వారసుచట్టము

[illegible] రాష్ట్ర దర్బార్ ప్రాన్సిస్ [illegible] [illegible] ప్రకటించు[illegible]

లక్ష్మీకాంతు [illegible] ప్రమాదము

[illegible]

[illegible] భువనగిరిలో హజరత్ జలాల్ బహద్ షాహ్ గారి ఉర్సు ప్రారంభమై [illegible] తేదివరకు జరుగును.

లండన్ మైసూర్ [illegible]

ఈ లండన్ [illegible] [illegible] [illegible] తెలియుచున్నది. [illegible] తెలియు చున్నది.

రైల్వే ప్రమాదము

[illegible] రైలు [illegible] [illegible] వ్యముండెను. [illegible]

[illegible] తోపాటు [illegible]

కాలిపడక ప్రమాదము

[illegible] మండిగల్లు [illegible]

ఒక స్త్రీ చావు [illegible]

[illegible] పోలీసువారు [illegible] [illegible] కత్తి [illegible] [illegible]

హైదరిగారికి స్వాగతము

[illegible] హైదరాబాదు [illegible] స్వాగత మొసగిరి.

[illegible]

[illegible] స్వాగత మిచ్చిరి.

అగ్గిపెట్టె కర్మాగారమున అగ్ని ప్రమాదము

[illegible] కర్మాగారమున అగ్ని [illegible] కర్మాగారము [illegible] తెలియలేదు.

ఆకస్మిక ప్రమాదము

[illegible]

సికింద్రాబాదు కంటోన్మెంటుబోర్డు

[illegible] పోలీసు ఇన్స్పెక్టరు [illegible] జనరల్ ఆఫీసర్ కమాండింగ్ [illegible] ప్రభుత్వము [illegible] [illegible]

ప్లేగువ్యాప్తి

[illegible] తాలూకాలో [illegible] గ్రామములలో; [illegible] గ్రామములలో; [illegible] గ్రామములలో [illegible] ప్లేగు వ్యాపించి [illegible] ప్రకటించు చున్నారు.

బాలభటసంఘ స్థాపనము [illegible]

[illegible]

సుంకములు అనవసరమగు వస్తువులు

[illegible] గాజు [illegible] జలువనార; [illegible] గ్రీజు; లక్క [illegible] సల్ఫ్యూరిక్ ఆసిడ్; హైడ్రోక్లోరిక్ ఆసిడ్; నైట్రిక్ ఆసిడ్; క్రూడ్ కార్బోలిక్ ఆసిడ్; అగ్గి పుల్లలకు కట్టె — ఈవస్తువుల [illegible] సుంకములను [illegible] చెల్లింప నవసరములేదని అంగీకరింప బడినది. [illegible] అంగీకారము ప్రకారము త్వరలో [illegible]

సేనుగుప్త ఫిల్మును నిషేధించుట

హైదరాబాదు సంస్థానమందు [illegible] జనబాహు ప్రదేశములలో [illegible] ఫిల్మును [illegible] ప్రదర్శింప రాదని [illegible] నిషేధించినారు.

చెట్టుపైనుండి పడిన [illegible]

[illegible]

గణపతి [illegible] సంఘమునకు [illegible]

[illegible]

ప్రకటన

మోటారుకారుల [illegible] ఉద్దేశానుసారము ౧౩౪౩ ఫసలీకొరకు [illegible] మోటరుబసుయొక్కయు [illegible] సైసెన్సులు [illegible] ౧౩౪౨ ఫసలీనుండి ౩౦ [illegible] ౧౩౪౩ ఫసలీవరకు జరుపబడును. దీనినిగురించి వివరములు [illegible] వేరొక ప్రకటనద్వారా ప్రకటింపబడియున్నవి. మోటారుకారుల యజమానులు [illegible] సౌకర్యములకొరకు [illegible] కృతజ్ఞతా [illegible] విశ్వసించుచున్నాము.

మదద్గార్ కొత్వాలు బల్దా
కొత్వాలు బహద్దరుగారి సంతకముగల
(చిత్తుననుసరించి)

మహా ప్రభువుగారి మోటారుకు అడ్డముగా గొంగళి పరుపుకొన్నవాడు

[illegible] మోటారుకు [illegible]

గాంధిమహాత్ముడు

మరియొకసారి గాంధిమహాత్ముడు [illegible] తెలిసినది. [illegible] గాంధిగారి [illegible] ఇండియా ప్రభుత్వము [illegible] గాంధిగారితోగాని కాంగ్రెసువారితోగాని [illegible] సంధిచేసికొనుటకు [illegible] గాంధిగారు [illegible] కాంగ్రెసు నాయకులతో [illegible] కాంగ్రెసు సంస్థలో [illegible] విడుదల పొందియున్న [illegible] తెలియుచున్నది.

ప్రకటన

రాజా శివరాజబహద్దరు [illegible] గ్రామములలో వైద్యశాల

[illegible] గ్రామములు [illegible] శివరాజబహద్దరు [illegible] ఫసలీనుండి [illegible] సర్కారీ [illegible] లాభము పొందవచ్చును. [illegible]

ఇష్తెహార్

మహకమా నిజామతు ఆబుకారి ముల్కి సర్కారెంలీ

సమస్త జనులకు తెలియచేయబడు నేమనగా యీక్రింద వ్రాయబడిన జిల్లాలలో మామిలా [illegible] మదరాస్ సిస్టం ప్రకారము జారీవున్నది.

(౧) మెదకు—(౨) అత్రాఫ్బల్దా (౩) మహబూబునగరము (౪) తాలూకా భోనగిరి జిల్లా నల్లగొండ (౫) జిల్లా నిజామాబాదులో కామారెడ్డి యెల్లారెడ్డి తాలూకాలలో [illegible] ముందు సంవత్సరము [illegible] ౧౩౪౩ ఫసలీనుండి జిల్లా [illegible] సికింద్రాబాదు మరి [illegible] మదరాస్ సిస్టము ప్రకారము చేయనయ్యినది.

మదరాస్ సిస్టము నిబంధనల ప్రకారము యీతచెట్లను లేక [illegible] చెట్లను [illegible] చెట్లకు సంబర్లు వేయునది [illegible] జిల్లాల తాలూకా [illegible] యీతచెట్లు లేక [illegible] చెట్లు సంబర్లు వేయునవి [illegible] యివ్వవచ్చును. [illegible] యినాము యివ్వబడును. [illegible]

[illegible]

పల్లెటూరి ప్రజల నివేదనము

అసిఫాబాదు

(స్వకీయవిలేఖరి)

ఉద్యోగ విషయములు:—

అలీజనాబు పోలీసుసబఇన్స్పెక్టరు సాహెబు అదాలతు జిల్లా అసిఫాబాదుగారి తబాదలా జిల్లా కరీంనగరం మరియు కరీంనగరంజిల్లా సాహెబు అదాలతుగారు అసిఫాబాదు జిల్లాకు తబాదలా [illegible] అసిఫాబాదుగారి తబాదలా కరీంనగరం మరియు కరీంనగరం [illegible] అసిఫాబాదుజిల్లాకు [illegible]

[illegible] తహసీలుదారు సాహెబు అసిఫాబాదుగారి [illegible] పండిత్ [illegible] రావుగారు [illegible] తహసీల్దారుగా [illegible]

అలీజనాబు [illegible] సాహెబు [illegible]

వర్షములు —

ఈ సంవత్సరం [illegible] వర్షములు [illegible] పంటలు బాగుగా [illegible] రైతులు ఆనందించు [illegible]

తకావి —

అసిఫాబాదజిల్లాకు [illegible] రూపాయలు [illegible] తకావి [illegible]

ధరలు —

[illegible]

నిర్మల

(శ్రీ సుబ్రహ్మణ్యంగారు)

[illegible]

నే రామాయణము [illegible] శ్రీ [illegible] గారి [illegible]

కం [illegible]
[illegible]
[illegible]
[illegible]

(శ్రీ [illegible] శాస్త్రిగారు [illegible] పండిత [illegible] శ్రీనివాసాచార్యులు (కొమట్ల) గారు [illegible] ఆనందవార్ధి [illegible]

గోమాతరోదన

మహాశయులారా ఈవ్యాసము పరిశీలించుడు

[illegible] ౧౧౨ [illegible] ౧౯౨౮ [illegible] గోవులను [illegible] గోవధ [illegible] గోరక్షణ [illegible]

వరంగల్లు ప్లేగుదెబ్బ

వరంగల్లు ప్రధానపట్టణమును ప్లేగువ్యాధి పీడించు చున్నది. [illegible] ప్లేగు [illegible] ౧౦౦ [illegible] ప్లేగు [illegible]

[illegible] ఇండియన్ [illegible] ప్లేగు టీకాలు [illegible] ప్లేగు [illegible]

(హైదరాబాదు బులెటిను నుండి)

మాడేపల్లి

(ఒకవిలేఖరి)

విద్య, పాఠశాల

[illegible] ౩౦౦ [illegible] ౩౦ [illegible] పాఠశాల [illegible] విద్య [illegible]

పశువ్యాధి

సుమారు నెలరోజులనుండి పశువ్యాధి ప్రబలి దినదినాభివృద్ధిగాంచుచున్నది. బక్క జీవులు యెద్దులు మున్నగువాటికి ... పోయుటవలన చచ్చిపోవు చున్నవి. ఈ విషయమై జనాలు తహశీల్ దారు గారికి ... పశువుల డాక్టరు ... [illegible]

కాలము పైరులస్థితి

[illegible]

[illegible]

గణేశచవితి ఉత్సవము

(అన్నారు విశేషం)

[illegible]

[illegible]

జాబులు

రెడ్డి బాలికల వసతిగృహము

మ. రా. రా. శ్రీ గోలకొండ పత్రికా సంపాదకుల సన్నిధికి:—

అయ్యా,

తమ పత్రిక యొక్క గత ౬౩ వ సంచికలో ఒక రెడ్డిగారు ప్రకటించిన లేఖలోని ప్రశ్నలకు ఈ క్రింది వివరములతో ప్రత్యుత్తరములు తమ సన్నిధికి పంపుచున్నాను. దయయుంచి వాయిదా లేకుండ తమ పత్రికయందు ప్రకటింపచేయుదురని నమ్ముచున్నాను.

౧. ఈ వసతిగృహము రెడ్డి బాలికలకొరకే ముఖ్యముగా ఉద్దేశింపబడినది. కాని ... [illegible]

[illegible]

ఎలుకబంటు గాయము బుచేయుట

[illegible]

... (Indian womens university Poona) ... (Recognized) ... [illegible]

౫. వసతిగృహ పాలనము ఒక కమిటి ... [illegible]

౬. ... [illegible]

౭. ... [illegible]

౮. ... [illegible]

౯. ... [illegible]

౧౦. ... [illegible]

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభము పొందుడు ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందున విరివిగా ప్రచారము చేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు — మేనేజరు గోలకొండపత్రిక హైద్రాబాదు అన్రివాయుడు

కొలుపు పుస్తకములు

ఇచ్చిపుచ్చుకొనువారికి అనుకూలముగనున్న మంచి మస్తులలో అర్ధపు కాగితముపై ముద్రించబడినవి ౧౦౦ కి రు ౨ లు. టపాఖర్చులు ప్రత్యేకము

ప్రాంసరీనోట్లు

బలిష్ఠమగు కాగిదమున ముద్రించ బడిన ౧౦౦ కి రు ౨ లు టపా ఖర్చులువేరు మరిన్ని ఇతర ముద్రాపనలు సిద్ధము చేయబడును.

రసీదు ఫారములు చెక్కుఫారములు, దరఖాస్తుఫారములు టికెటు బుక్కులు అహ్వానపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును

గోలకొండ ముద్రాక్షరశాల
తూర్పుబజారు, హైద్రాబాదు

STAMP

Printed and published by G Rama krishna ... at the Golconda Power Press, Hyderabad ...